నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

మెదక్

సోమవారం 27 నవంబర్ 2023
MONDAY, NOVEMBER 27, 2023

MEDAK

పేజీలు PAGES : 12


# నర్సాపూర్‌కు ఐటీహబ్ తెస్తా..

## నర్సాపూర్‌ను రాజన్న సిరిసిల్ల జోన్ నుంచి చార్మినార్ జోన్‌లో కలుపుతాం



నర్సాపూర్‌లో నిర్వహించిన రోడ్ షోలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, హాజరైన నియోజకవర్గ ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు

- నియోజకవర్గంలో పరిశ్రమలు స్థాపిస్తాం
- వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ చాలని రేవంత్‌రెడ్డి ప్రగల్బాలు
- కాంగ్రెస్ కరెంట్ కావాలా? బీఆర్ఎస్ కరెంట్ కావాలా.. రైతులు తేల్చుకోవాలి
- కొడంగల్, కామారెడ్డిలలో రేవంత్‌రెడ్డి ఓడిపోతున్నాడు
- జన్‌ధన్ ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తానన్న మోదీ హామీ ఏమైంది?
- రైతుబంధు కౌలుకిస్తే రైతుకివ్వరట, రైతుకిస్తే కౌలు రైతుకివ్వరట
- నర్సాపూర్‌లో మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగరాలి
- నర్సాపూర్ రోడ్ షోలో మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు

12

**నర్సాపూర్ నియోజకవర్గంలో** ఐటీహబ్ ఏర్పాటు చేస్తామని, పరిశ్రమలను తెస్తామని, ఈ ప్రాంతాన్ని రాజన్న సిరిసిల్ల జోన్ నుంచి చార్మినార్ జోన్‌కు మారుస్తామని ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీ ఇచ్చారు. ఆదివారం నర్సాపూర్‌లో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో రోడ్‌షో నిర్వహించారు. రోడ్‌షోకు నియోజకవర్గంలోని 8 మండలాల ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. పట్టణంలోని చాముండేశ్వరి గార్డెన్ నుంచి ప్రధాన రోడ్డు గుండా నర్సాపూర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామన్నారు. కాంగ్రెస్ ఇచ్చే మూడుగంటల కరెంటు కావాలా.. కేసీఆర్ ఇస్తున్న 24 గంటల కరెంటు కావాలో తెలంగాణ రైతాంగం తేల్చుకోవాలన్నారు. కరెంటు ఉంటే కాంగ్రెస్ ఉండదు.. కాంగ్రెస్ ఉంటే కరెంటు ఉండదని ఎద్దేవా చేశారు. సునీతాలక్ష్మారెడ్డికి 50వేల మెజార్టీ ఖాయమని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం భూములు గుంజుకునేది కాదని, భూములు పంచే ప్రభుత్వమని బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి ప్రతిపక్షాలకు కౌంటర్ ఇచ్చారు.

*- నర్సాపూర్/శివ్వంపేట, నవంబర్ 26*

# దుబ్బాకను డివిజన్ చేస్తం

## గెలిపిస్తే నెలరోజుల్లోనే రెవెన్యూ డివిజన్ ఏర్పాటు ఖాయం



దుబ్బాక ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్

- దుబ్బాక మీద నాకు ప్రేమ ఉంటది.. దుబ్బాక నాది
- మన నెత్తిమీద మల్లన్నసాగర్ కుండలాగ ఉంది
- నియోజకవర్గంలో 1,75,000 ఎకరాలకు సాగునీరు
- నాడు కూడవెల్లి వాగు ఎట్లుండే... ఇవాళ ఎట్లున్నది..
- మండుటెండల్లో మత్తళ్లు దుంకుతున్నాయి..
- బీజేపీ వాళ్లు కొత్త నాటకాలకు తెరతీశారు..
- బీజేపీకి ఓటేస్తే మోరిలో వేసినట్లే
- అసైన్డ్ భూములకు పట్టాలిచ్చి హక్కులు కల్పిస్తాం..
- ఆలయాలన్నీ బాగు చేసుకుందాం..
- మీరంతా బాగా ఆలోచన చేయండి
- దుబ్బాక తలరాతను మార్చే ఎన్నిక ఇది..
- ప్రభాకర్‌రెడ్డి బీమకు కూడా హాని చేయలేదు.
- దుబ్బాక సమస్యలు పరిష్కరించే బాధ్యత నాది
- దుబ్బాక ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

-లోపలి పేజీల్లో..



చిన్నశంకరంపేటలో నిర్వహించిన ర్యాలీలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి

## మూడు గంటల కరెంట్‌తో ముంగట పడతమా?

11

# ఆగం కావద్దు.. ఆలోచించి ఓటేయాలి

- కాంగ్రెస్, బీజేపీల కల్లబొల్లి మాటలు నమ్మొద్దు
- కాంగ్రెసోళ్లకు ప్రజలపై చిత్తశుద్ధి లేదు
- రెండుసార్లు గెలిచిన మైనంపల్లి మెదక్‌కు ఏంచేసిండు?
- బీఆర్ఎస్‌కు ఓటేస్తే అసైన్డ్ భూములకు పట్టాలు
- పేదలకు సన్నబియ్యం, రూ.400లకే గ్యాస్ సిలిండర్
- అర్హులైన మహిళలకు సౌభాగ్య లక్ష్మితో నెలకు రూ.3000
- రైతుబీమా తరహాలో ఇంటింటికీ కేసీఆర్ బీమా
- మెదక్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి

**24 గంటల కరెంటు** ఇస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తారో, 3 గంటల కరెంటు ఇస్తామంటున్న కాంగ్రెస్‌కు ఓటేస్తారో ప్రజలు నిర్ణయం తీసుకోవాలి, ఆగం కావొద్దు.. ఆలోచించి ఓటు వేయాలి. కాంగ్రెస్‌కు ఓటేస్తే ప్రజలంతా ఆగమైపోతారు. ఆ పార్టీకి ప్రజలపై చిత్త శుద్ధి లేదు, అభివృద్ధి అంటే ఏమిటో తెలియని కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు తప్పవు. బర్రె తెల్వది గొర్రె తెల్వది.. ఎద్దు తెల్వది ఎవుసం తెల్వది.. చేను తెల్వది చెల్క తెల్వని రోహిత్‌కు బతుకమ్మ ఆట.. బతుకమ్మ చీరలపై వెటకారంగా మాట్లాడటం మంచి పద్ధతి కాదు'..అని మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి మండిపడ్డారు. ఆదివారం నిజాంపేట, చిన్నశంకరంపేట మండలాల్లో ఆమె ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆమె ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది.

*- నిజాంపేట/చిన్నశంకరంపేట, నవంబర్ 26*